క్లుప్తంగా

అలయ్ బలయ్ విజయవంతం చేయండి



మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని: స్థానిక సిరి ఫంక్షన్‌హాల్‌లో 5న నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సామాజిక ఐక్యవేదిక కన్వీనర్ క్యాతం వెంకటరమణ కోరారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 13ఏళ్లుగా ఈప్రాంతంలో అలయ్ బలయ్ నిర్వహిస్తున్నామన్నారు. వివిధ సామాజిక వర్గాలను ఒకే తాటిపైకి తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. 50 కుల సంఘాలకు చెందిన 500మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ జాతీయ కమిషన్ ముఖ్య అతిథులుగా వడ్డేపల్లి రాంచందర్, స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్, పోలీస్ హౌసింగ్ బోర్డ్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవ్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో ఆహ్వాన సమితి అధ్యక్షులు బందారి రాయమల్లు, నాయకులు సబ్బు మల్లయ్య, రాంటెంకి శ్రీనివాస్, రెడ్డి భాస్కర్, దుబాసి బొందయ్య, నంది నగేష్, బూర్ల దామోదర్, ఆర్‌ఎస్ మూర్తి, సతీశ్, వేణు పాల్గొన్నారు.

ఐకేపీ సెంటర్ ఏర్పాటు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

రామగుండం: ప్రస్తుత వర్షాకాలం పంట పూర్తయి ధాన్యం విక్రయించేందుకు తమ గ్రామంలో ఐకేపీ కొనుగోలు సెంటర్ ఏర్పాటు చేయించాలని శుక్రవారం అబాది రామగుండం గ్రామస్తులు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజలందరికీ ఆమోదయోగ్యంగా ఉన్న సింగరేణి భూమిలో ఐకేపీ సెంటర్ కొనసాగించేందుకు సంబంధిత అధికారులతో అనుమతి ఇప్పించాలని కోరారు. ఎమ్మెల్యే అప్పటికప్పుడు సింగరేణి జీఎం దృష్టికి తీసుకెళ్లడంతో వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్, గ్రామస్తులు ఉన్నారు.

'బీఎంఎస్'కు శుభాకాంక్షలు



శుభాకాంక్షలు తెలుపుతున్న బండి సంజయ్

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు గుర్తింపు సంఘం ఎన్నికల్లో బీఎంఎస్ అనుబంధ ఎన్టీపీసీ కార్మిక సంఘ్ విజయంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అభినందించారు. కరీంనగర్‌లో శుక్రవారం బీఎంఎస్ నాయకుల బృందంతో బీజేపీ రామగుండం ఇన్‌చార్జి కందుల సంధ్యారాణితో కలిసి కరీంనగర్ మహాశక్తి ఆలయంలో బండి సంజయ్‌ను కలిశారు. యూనియన్ నాయకులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి సాగర్ రాజు, అధ్యక్షుడు కేతిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కోశాధికారి చల్లా సత్యనారాయణరెడ్డి, పోగుల స్వామి, బుర్ర శ్రీనివాస్, శ్రీకాంత్, వేముల రాములు, కందుల సత్తయ్య, శోభారెడ్డి ఉన్నారు.

లక్ష వత్తులతో ప్రత్యేక పూజలు



సుల్తానాబాద్: పట్టణంలోని శివాలయంలో అశ్వియుజ శుద్ధ ఏకాదశి పురస్కరించుకొని శివాలయంలో బెంగళూరుకు చెందిననేతి శ్రావణి-ప్రశాంత్ దంపతులు లక్ష వత్తులతో పాటు లక్ష ముగ్గుతో విద్యాపన చేశారు. శుక్రవారం శివాలయంలో రుద్రాభిషేకం, ఐదురకాల ధాన్యాలు సమర్పించారు. ఆలయ అర్చకులు వల్ల కొండ రజిత-మహేశ్, ఆదిత్య, ఉప్పుల చంద్రశేఖర్ శర్మ ప్రత్యేక పూజల అనంతరం వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ అల్లెంకి సత్యనారాయణ భాగ్యలక్ష్మి, అల్లేంకి కౌసల్య-అశోక్, కమిటీ సభ్యుడు దూడం లింగమూర్తి, రవీందర్‌గౌడ్, విశ్వనాథం, రవీందర్, కరుణ పాల్గొన్నారు.



ఓదెల: రూపునారాయణపేటలో జమ్మిపూజ



ఓదెల మల్లన్న ఆలయలంలో శమీ పూజ



రామగిరి: కల్వచర్లలో..



మంథని ప్రధాన చౌరస్తాలో భక్తజన సందోహం



ధర్మారం: జమ్మి చెట్టు వద్ద పూజలు



ఎలిగేడు: ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో..



పెద్దపల్లిరూరల్: అందుగులపల్లిలో..



ఫెర్టిలైజర్‌సిటీ: లక్ష్మీపురంలో శమీపూజ

ఘనంగా విజయదశమి వేడుకలు

దసరా పండుగను పురస్కరించుకుని గురువారం జిల్లావ్యాప్తంగా శమీ పూజలు ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు చెప్పుకుని అలయ్ బలయ్ చేసుకున్నారు. పోలీస్‌స్టేషన్లలో ఆయుధ పూజలు చేశారు. కుటుంబ సభ్యులంతా ఒక్కచోట చేరి సంబరాలు జరుపుకున్నారు. ఇంటిల్లిపాది పిండివంటలు చేసుకుని ఆనందంగా గడిపారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. – సాక్షి నెట్‌వర్క్



పాలకుర్తి: బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో..



కాల్వశ్రీరాంపూర్‌లో దసరా ఉత్సవాల్లో భాగంగా పాండవుల రథం ఊరేగింపు



సుల్తానాబాద్‌రూరల్: ఆయుధ పూజలో సీఐ సుబ్బారెడ్డి



ముత్తారం: కేశనపల్లిలో..



ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఆయుధపూజ



ఎలిగేడు పోలీస్‌స్టేషన్‌లో..



కాల్వశ్రీరాంపూర్ ఠాణాలో..

చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి

సుల్తానాబాద్: చెడుపై మంచి సాధించిన విజయాన్ని గుర్తుచేస్తూ విజయదశమి పండుగ జరుపుకుంటారని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పట్టణంలోని ఊర చెరువు వద్ద గురువారం జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ సుబ్బారెడ్డి ఎస్ఐ శ్రావణ్‌కుమార్, వేణుగోపాల్, అశోక్‌రెడ్డి, ఏఎస్సై కరుణాకర్, కొమురయ్య ఆధ్వర్యంలో పోలీస్ భారీ బందోబస్తు మధ్య ఊరేగింపు నిర్వహించారు. గ్రంథాలయం సంస్థ జిల్లా అధ్యక్షుడు అన్నయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాశ్‌రావు, వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్ మురళి, శివాలయం కమిటీ చైర్మన్ అల్లేంకి సత్యనారాయణ, మాజీ చైర్మన్ గాజుల లక్ష్మి, వైస్ చైర్మన్ బిరుదు సమత, మాజీ ఉపసర్పంచ్ అల్లేంకి శ్రీనివాస్, రవీందర్, తిరుపతి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



సుల్తానాబాద్: జమ్మి చెట్టు వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

రూపునారాయణపేటలో..

ఓదెల: పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు స్వగ్రామమైన మండలంలోని రూపునారాయణపేటలో గురువారం శమీ పూజలు జరిగాయి. ఎమ్మెల్యే పూజలో పాల్గొని గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, ఓదెల మల్లన్న ఆలయ డైరెక్టర్ జిలుక రవీందర్ పాల్గొన్నారు.

వైభవంగా దుర్గామాత శోభాయాత్ర



పెద్దపల్లిరూరల్: నిట్టూరులో..



సుల్తానాబాద్‌లో ర్యాలీ



ఎలిగేడులో దుర్గామాత శోభాయాత్ర



రామగిరి: సెంటినరికాలనీలో ఊరేగింపు



ముత్తారంలో..



జూలపల్లి: నిమజ్జనానికి శోభాయాత్రగా..



ఓదెల: గూడెంలో..

పెద్దపల్లిరూరల్/సుల్తానాబాద్/ఎలిగేడు/ఓదెల/రామగిరి/జూలపల్లి/ముత్తారం: జై బోలో దుర్గాదేవికీ జై.. నినాదాలతో దుర్గామాత మండపాలు మార్మోగాయి. జిల్లాలోని గ్రామాల్లో నవరాత్రులు పూజలందుకున్న దుర్గాదేవి విగ్రహాలను గురు, శుక్రవారాల్లో నిర్వాహకులు నిమజ్జనం చేశారు. కొందరు సమీపంలోని నీటివనరుల్లో, ఇంకొందరు గోదావరి నదీ జలాల్లో అమ్మవారి విగ్రహాలను నిమజ్జనం చేశారు. డప్పుచప్పుళ్లు, మహిళల కోలాటాల మధ్య శోభాయాత్ర నిర్వహించారు.

కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ

పాలకుర్తి: మండలంలోని రామారావుపల్లికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పుప్పాల రమేశ్‌పటేల్ కుటుంబ సభ్యులను శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పరామర్శించారు. ఇటీవల రమేశ్ నానమ్మ రాంబాయి అనారోగ్యం కారణంగా మృతిచెందారు. ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి నివాళి అర్పించారు. మాజీ ఎంపీపీ గంగాధర రమేశ్, పుట్నూర్ ఏఎంసీ చైర్మన్ తిరుపతి, నాయకులు బాబునాథ్ ఉన్నారు.

'ఖని' కళాకారునికి సీఎం చేతుల మీదుగా అవార్డు

గోదావరిఖనిటౌన్: స్థానిక జిమ్ కోచ్ రేడియం శ్రీనివాస్ కుమారుడు రవి సుమన్‌యాదవ్ అతని టీమ్ సభ్యులు స్వచ్ఛ భారత్ అభియాన్‌పై రూపొందించిన స్వచ్ఛ హి సహి షార్ట్ ఫిల్మ్‌కి పాండిచ్చేరి ప్రభుత్వం నిర్వహించిన పోటీల్లో ఉత్తమ షార్ట్ ఫిల్మ్ అవార్డు లభించింది. ఆ రాష్ట్ర సీఎం ఎన్.రంగస్వామి చేతుల మీదుగా రవి సుమన్ ప్రశంసా పత్రం, ప్రైజ్‌మనీ అందుకున్నారు.

మిత్రుడి కుటుంబానికి చేయూత



నగదు అందజేస్తున్న స్నేహితులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం రాంపల్లికి చెందిన సాగర్‌రావు ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. కాగా పదో తరగతి బ్యాచ్ మిత్రులంతా కలిసి రూ.లక్షా25వేల నగదు అతడి కుటుంబానికి అందించారు. 5నెలల క్రితం సాగర్‌రావు భార్య మరణించగా.. ఇప్పుడు అనారోగ్య కారణాలతో సాగర్‌రావు మరణించాడు. మిత్రులంతా కలిసి సమకూర్చిన నగదుతోపాటు 75కిలోల బియ్యాన్ని బాధిత కుమారుడికి అప్పగించారు. బండి అనిల్, అబ్బునసీబ్, అజయ్, జహీర్, మహేశ్, శ్రీకాంత్, అభ్యుదేవ్, హరికిరణ్, సుకుమార్, రమేశ్, సుజావుద్దిన్, సంపత్, సుజిత్, తాజ్ ఉన్నారు.

యువకుల రక్తదానం



రక్తదానం చేస్తున్న యువకులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామానికి చెందిన కుర్మ రాంప్రసాద్ జ్ఞాపకార్థం శుక్రవారం అతని మిత్రులు శుక్రవారం రక్తదానం చేశారు. పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన బ్లడ్‌బ్యాంకులో నాయకులు శ్రీకాంత్, అరుణ్, ప్రవీణ్, శివ, రేవంత్, ప్రణయ్, రాజిరెడ్డి, తరుణ్ పాల్గొన్నారు.

శ్రీవేణుగోపాలస్వామి రథోత్సవం

సుల్తానాబాద్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో గురువారం స్వామివారి శోభాయాత్ర నిర్వహించారు. చెరువు వద్ద జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు . సుగ్లాంపల్లి, శాస్త్రినగర్, పూసాలలో జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజ నిర్వహించారు. పూజారి శ్రవణ్ కుమార్ భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ మురళి పాల్గొన్నారు.

ఆశ్రమ చిన్నారులకు దుస్తుల పంపిణీ

రామగుండం: విజయదశమి పర్వదినం పురస్కరించుకొని గురువారం పట్టణంలోని తబితా ఆశ్రమంలోని చిన్నారులకు గోదావరిఖని జనరల్ ఆస్పత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజు, ఆర్‌ఎంవో డాక్టర్ అప్పారావు నేతృత్వంలో మిఠాయిలు, పండ్లు, దుస్తులు పంపిణీ చేశారు. సామాజిక కార్యకర్త మద్దెల దినేశ్, మారుపల్లి నవీన్, అన్వర్, డప్పు రవి, తొడుపునూరి రమేశ్‌కుమార్, ఎంఏ.గౌస్, ఆశ్రమ నిర్వాహకుడు వీరేందర్‌నాయక్ ఉన్నారు.

చెడుపై విజయానికి ప్రతీక దసరా



రాంలీలా కార్యక్రమం

రామగిరి: చెడుపై మంచి విజయానికి ప్రతీకగా దసరా వేడుకలు జరుపుకుంటారని ఆర్జీ-3, ఏపీఏ జీఎంలు ఎన్.సుధాకర్‌రావు, కె.నాగేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్ అన్నారు. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ సంయుక్తంగా గురువారం మండలంలోని సెంటినరీకాలనీ రాణిరుద్రమదేవి క్రీడాప్రాంగణంలో రాంలీలా కార్యక్రమం నిర్వహించారు. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ ప్రతినిధులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, బెల్లం శ్రీనివాస్, ఆర్జీ-3, ఏపీఏ సేవా సమితి అధ్యక్షులు ఎన్.అలివేణి, కె.వెంకటలక్ష్మి, నాయకులు మర్రి ఓదెలు, సందెల కుమార్, బత్తుల రమేశ్ పాల్గొన్నారు.



జ్యోతినగర్: అకాడ ప్రదర్శిస్తున్న విద్యార్థులు



కోల్‌సిటీ: కళాకారుల ప్రదర్శన

ఆకట్టుకున్న అకాడ ప్రదర్శన

జ్యోతినగర్: మనుషుల్లో దాగి ఉన్న కళలను వెలికితీయాలనే ఉద్దేశంతో విజయదశమి వేడుకలను పురస్కరించుకొని గురువారం రాత్రి ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో స్వర్గీయ కంది రాజయ్య జ్ఞాపకార్థం అకాడ ప్రదర్శన ఏర్పాటు చేయించామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ అన్నారు. ఈ మేరకు ఆయన అకాడ ప్రదర్శనపై పలు అంశాలను ప్రస్తావించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన కర్రసాము, కత్తిసాము, డాల్, తల్వార్, బల్లెం స్టార్ మంటలతో చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పార్టీ ప్రముఖులు స్వామి, బాలరాజు, ఆసిఫ్‌పాషా, మడిపెల్లి మల్లేశ్, కంది చంద్రయ్య, కంది వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, ముత్యాల సాయిరాం, కీర్తన్, శ్రీకాంత్, అశ్విన్, గిరి చరణ్, సిరివెన్నెల, స్ఫూర్తి, శివాణి ఉన్నారు.

కోల్‌సిటీ: అకాడ.. కళ్లు తిప్పుకోనివ్వని సాహస విన్యాసాలకు ప్రతీక. దసరా సందర్భంగా గోదావరిఖనిలో గురువారం జై భారత్ హనుమాన్ అకాడ వస్తాదు మచ్చ శంకర్ ఆధ్వర్యంలో వస్తాదుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అకాడ కెప్టెన్లు శ్రీనివాస్, విశ్వాస్, దామోదర్, జనగామ శ్రీనివాస్, సమ్మయ్య పాల్గొన్నారు.



గోదావరిఖని: నివాళి అర్పిస్తున్న కోరుకంటి చందర్,



యైటింక్లయిన్‌కాలనీ: నివాళి అర్పిస్తున్న నాయకులు

మహాత్మాగాంధీకి నివాళి

గోదావరిఖని/యైటింక్లయిన్‌కాలనీ/జూలపల్లి/సుల్తానాబాద్ : గాంధీజయంతిని పురస్కరించుకుని గురువారం జిల్లావ్యాప్తంగా ఉన్న గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటాలను గుర్తుచేసుకున్నారు.



సుల్తానాబాద్‌లో..

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

పెద్దపల్లిరూరల్/సుల్తానాబాద్/రామగుండం/ఫెర్టిలైజర్‌సిటీ/రామగుండం: శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా శుక్రవారం జిల్లావ్యాప్తంగా కొలువైన దుర్గామాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



రామగుండం: మల్యాలపల్లి మండపంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్



పెద్దపల్లిరూరల్: చీకురాయిలో..



ఫెర్టిలైజర్‌సిటీ: ఎల్కలపల్లిగేట్‌లో



రామగుండం: విద్యుత్‌నగర్ మండపంలో..